జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 27 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 7

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

- ప్రస్తుతం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- 48 అడుగుల వరకు వచ్చే అవకాశం



**భద్రాచలం, సెప్టెంబరు 26,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి వరద క్రమేపి పెరుగుతోంది. ఎగువప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో శ్రీరామ్ నగర్ తో పాటు చత్తీస్ గఢ్ రాష్ట్రం నుంచి అధికంగా వరద నీరు గోదావరిలో వచ్చి చేరుతోంది. భద్రాచలం వద్ద ప్రస్తుతం గోదావరి వరద 45 అడుగుల వరకు ఉండగా మరో మూడు అడుగులు పెరిగి తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని మిగతా 2 లో...





## చుంచుపల్లి ఎస్ఐ... 2 లో..

# అడ్డగోలు వసూళ్లు..



- కిరాణ షాప్ వద్ద యువకులపై దౌర్జన్యం
- అర్ధరాత్రి ఆటోస్టాండ్ వద్ద సెటిల్మెంట్
- ఫోన్ పే ట్రాన్సాక్షన్ వివరాలు ఆధారాలుగా ఉన్నాయంటూ సమాచారం
- ఉన్నతాధికారుల చర్యలకోసం ప్రజలు డిమాండ్


ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు, చట్టం కాపాడాల్సిన అధికారులు ప్రజలపైనే దాడి చేసి డబ్బు లాక్కుంటే పరిస్థితి ఎటు దారితీస్తుందో అర్థం చేసుకోవడం కష్టం కాదు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగిన ఒక సంఘటన ఇలాంటి పోలీసుల దౌర్జన్యాన్నే బహిర్గతం చేసింది. హౌసింగ్ బోర్డ్ బైపాస్ దాటి కొద్దిదూరంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఒక షాప్ లో ఇద్దరు యువకులు కొంత మద్యం సేవించారు. వారితో పాటు ఉన్న చిన్నారితో కలిసి రాత్రి తొమ్మిది గంటల సమయంలో అక్కడి నుండి బయటికి నడుస్తూ వస్తుండగా.. అప్పుడే అక్కడికి వచ్చిన చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై, తన సిబ్బందితో వారిని ఆపి నానా రకాలుగా తిట్టుతూ కొట్టారని బాధితులు ఆరోపించారు. ఈ క్రమంలో యువకుల ఫోన్లు లాక్కొని స్టేషన్ కు తీసుకెళ్లి, వాటిని తిరిగి ఇవ్వాలంటే ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు చెల్లించాలంటూ డిమాండ్ చేసినట్టు తెలిపారు.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



## ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ ఎస్సై రంజిత్

**మణుగూరు, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ కార్యాలయంలో లంచం అనే పదం వినపడకుండా ప్రభుత్వం నడుం బిగించింది. ప్రభుత్వం కొలువు తీరిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఏసీబీకి కీలక ఆదేశాలు జారీ చేశారు. లంచం తీసుకున్న వారు ఎంతటి వారైనా కానీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచాలని తెలియజేశారు. దీంతో అవినీతిపరులు అధికారుల గుండెల్లో పోలీసుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఏసీబీ అధికారులు రంగంలో దిగి రెడ్ హ్యాండ్ గా ప్రభుత్వ అధికారులు పట్టుకుంటున్నారు ఈ క్రమంలో ఈరోజు అనగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎస్ఐ రంజిత్ ఒక కేసు నిమిత్తం 40000 లంచం డిమాండ్ తీసుకున్నాడని సమాచారం మిగతా 2 లో...





## కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:** దసరా సంబరాల్లో భాగంగా ఆరవ రోజు 'అలిగిన బతుకమ్మ' వేడుకలను కలెక్టరేట్లో గల ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పరిషత్, జిల్లా సహకార శాఖ , ఏడి మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం పూలతో, రంగవల్లులతో కళకళలాడింది. సాంప్రదాయ వాతావరణంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మలను అలంకరించి సమిష్టిగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి హాజరై బతుకమ్మల చుట్టూ తిరుగుతూ మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందంగా ఆడిపాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ... "బతుకమ్మ పండుగ తెలంగాణ మిగతా 2 లో...

## భారీగా నల్లబెల్లం పట్టివేత


- 4.1 టన్నులు స్వాధీనం
- 30 కేజీల పటిక, 10 లీటర్ల
- నాటుసారా స్వాధీనం
- ముగ్గురిపై కేసు నమోదు



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి:** తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఎఇఎస్ కె.తిరుపతి ఆదేశాల మేరకు ఎస్సై సిహెచ్ శ్రీహరి, సిబ్బందితో నాటుసారాకు వినియోగించే బెల్లం, పటిక, నాటు సారా ను ఎక్సైజ్ పోలీసుల కళ్లుగప్పి సరఫరా చేస్తున్న ముఠాను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ పట్టుకున్నారు. ఎస్సై సిహెచ్ శ్రీహరి వివరాలు ప్రకారం అశ్వారావుపేట ఆర్టీవో చెక్పోస్ట్ వద్ద వాహన మిగతా 2 లో...

# చుంచుపల్లి ఎస్ఐ అడ్డగోలు వసూళ్లు..

- కిరాణ షాప్ వద్ద యువకులపై దౌర్జన్యం
- అర్ధరాత్రి ఆటోస్టాండ్ వద్ద సెటిల్మెంట్
- ఫోన్ పే ట్రాన్సాక్షన్ వివరాలు ఆధారాలుగా ఉన్నాయంటూ సమాచారం
- ఉన్నతాధికారుల చర్యలకోసం ప్రజలు డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు, చట్టం కాపాడాల్సిన అధికారులు ప్రజలపైనే దాడి చేసి డబ్బు లాక్కుంటే పరిస్థితి ఎటు దారితీస్తుందో అర్థం చేసుకోవడం కష్టం కాదు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగిన ఒక సంఘటన ఇలాంటి పోలీసుల దౌర్జన్యాన్నే బహిర్గతం చేసింది. హౌసింగ్ బోర్డ్ బైపాస్ దాటి కొద్దిదూరంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఒక షాప్ లో ఇద్దరు యువకులు కొంత మద్యం సేవించారు. వారితో పాటు ఉన్న చిన్నారితో కలిసి రాత్రి తొమ్మిది గంటల సమయంలో అక్కడి నుండి బయటికి నడుస్తూ వస్తుండగా.. అప్పుడే అక్కడికి వచ్చిన చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై, తన సిబ్బందితో వారిని ఆపి నానా రకాలుగా తిట్టుతూ కొట్టారని బాధితులు ఆరోపించారు. ఈ క్రమంలో యువకుల ఫోన్లు లాక్కొని స్టేషన్ కు తీసుకెళ్లి, వాటిని తిరిగి ఇవ్వాలంటే ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు చెల్లించాలంటూ డిమాండ్ చేసినట్టు తెలిపారు. డబ్బులు చేతిలో లేని కారణంగా ఒకరు భార్యకు సమాచారం అందించగా, ఆమె అక్కడికి వచ్చి తన బాబును ఎత్తుకుని అర్ధరాత్రి వరకు పోలీసుల వద్ద వేచి ఉండాల్సి వచ్చిందని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆ సమయంలో పెట్రోలింగ్ డ్యూటీ లో ఉన్న ఇద్దరు కానిస్టేబుల్స్ వాళ్ళ ను అర్ధరాత్రి వరకు అటు ఇటు తిప్పుతూ చివరికి రామాంజనేయ కాలనీలోని ఆటో స్టాండ్ వద్ద నిలిపి సెటిల్మెంట్ చేసుకున్నారు. ''డబ్బులు లేవు సారూ..రెండు వేల రూపాయలు అంటే మా నాలుగు రోజుల కష్టం'' అంటూ ఎంత వేడుకున్న కనికరం చూపకుండా బలవంతంగా నగదు, ఫోన్ పే ద్వారా మొత్తం నాలుగు వేల రూపాయలు వసూలు చేసిన తర్వాతే ఫోన్లు తిరిగి ఇచ్చి పంపించినట్టు బాధితులు వాపోయారు. ఈ విధంగా అర్ధరాత్రి ఒంటి గంట వరకు వేధింపులు కొనసాగడంతో బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయితే చుంచుపల్లి స్టేషన్ పై ఇలాంటి ఆరోపణలు కొత్తవి కావని స్థానికులు చెబుతున్నారు. భూ సెటిల్మెంట్లు, జంతు రవాణాలు, ఇసుక, మట్టి రవాణాలు వంటి అనేక అక్రమ కార్యకలాపాల్లో స్టేషన్ సిబ్బంది ప్రమేయం ఉన్నట్టు తరచూ ఆరోపణలు వస్తున్నప్పటికీ, వాటిని పక్కదోవ పట్టించి తప్పించుకుంటున్నారని వారు అంటున్నారు. స్థానికులు పేర్కొన్న ప్రకారం, కేసులు వచ్చినా ముద్దాయిలతో సఖ్యత చేసుకుని, డబ్బులు తీసుకుని వదిలేయడం ఈ పోలీస్ అధికారుల అలవాటుగా మారిందని విమర్శిస్తున్నారు. అందుకు గాను ఆ ఏరియాలోని కొందరు యువకులను అడ్డు పెట్టు కొని ఈ తతంగం అంతా చేస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ తాజా ఘటనతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పోలీసులు రక్షణకవచంలా నిలవాల్సిన సమయంలో ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం చాలా దురదృష్టకరమని అంటున్నారు. బాధితుల వద్ద ఉన్న ఫోన్ పే ట్రాన్సాక్షన్ వివరాలు, సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలు ఆధారాలుగా ఉన్నందున ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి నీటిమట్టం



(మొదటి పేజీ తరువాయి...)

నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం అర్ధరాత్రి 12 గంటలకు 35.90 అడుగులున్న గోదావరి శుక్రవారం ఉదయం 6 గంటలకు 40.80 అడుగులకు చేరుకుంది. మధ్యాహ్నం 12 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరిక అయిన 43 అడుగులకు చేరుకుంది. దీంతో దీంతో సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను అధికారికంగా జారీ చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు 43.30, 3 గంటలకు 43.90, 5 గంటలకు 44.50 అడుగులకు చేరుకోగా 6 గంటలకు 44.80 అడుగులకు చేరుకుంది. ఇదిలా ఉండగా తూరుబాక డైవర్షన్ రోడ్డుపైకి వరద నీరు చేరుకుంటోంది. దీంతో భద్రాచలం–చర్ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వాహనదారుందరూ రామచంద్రాపురం మీదుగా వెళ్తున్నారు. అలాగే ఏపీలోని కూనవరం, నెల్లిపాక గ్రామాల వద్ద సైతం వరద నీరు రోడ్డుపైకి చేరుకుంది. దీంతో ఆర్టీసీ అధికారులు చర్ల, వెంకటాపురం, కూనవరంలకు వెళ్లే బస్సులను నిలిపివేసారు.

## కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి...)

ఆడబిడ్డల గౌరవానికి ప్రతీక అని, పూలతో సృష్టించిన ఈ సాంప్రదాయ బతుకమ్మ మన సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తుందన్నారు, అనంతరం జడ్పీ సీఈవో నాగలక్ష్మి మాట్లాడుతూ... "బతుకమ్మ పండుగలో సాంస్కృతిక, సామాజిక ఐక్యత స్పష్టంగా కనిపిస్తుందని, ఈ తరహా వేడుకలు ఉద్యోగులు, అధికారులు మధ్య అనుబంధాన్ని పెంచుతాయన్నారు, పూలతో చేసిన ఈ బతుకమ్మలో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు ఉన్న ప్రాధాన్యత కూడా గుర్తు చేస్తుందన్నారు, ఈ వేడుకల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, డిసిఓ రుక్మిణి, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా నల్లబెల్లం పట్టివేత

(మొదటి పేజీ తరువాయి...)

తనిఖీలు నిర్వహిస్తుండగా టాటా ఇంట్రా పికప్ బిఎస్ 6 ఏపీ39 యువై 8379 వాహనంపై ఆపి తనిఖీ చేయగా అందులో నిషేధిత నల్ల బెల్లం 4104కెజి ల, 30కేజీల పటక, 10 లీటర్ల నాటు సారా ఉన్నట్లు గుర్తించి వాటిని స్వాధీన పరుచుకొని వారిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తణుకు నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట కు తరలిస్తున్నట్లు నిందితులు తెలిపారు. తూర్పు గోదావరి కి చెందిన కొడమంచిలి క్రాంతి ఎ1 గా, సవరపు రవి ఎ2 గా, పులిదిండి హరీష్ ఎ 3 గా ఉన్న వ్యక్తి పరారీలో ఉన్నాడు. వీరి రెండు సెల్ ఫోన్లు, వాహనం సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ శ్రీహరి తెలిపారు. ఈ ఎస్సై మాట్లాడుతూ నిషేధిత నల్లబెల్లం, పేటిక, సారా వంటివి రవాణా చేసిన, క్రయవిక్రయాలు జరిపిన వారిపై ప్రభుత్వం తరఫునుంచి కఠిన చర్యలు ఉంటాయని వారు తెలిపారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్నటువంటి నాటుసారా, సారా తయారీకి సంబంధించిన ఏదైనా వారిపై పిడి యాక్టివ్ నమోదు చేసి, అక్రమంగా సంపాదించిన ఆస్తులు కూడా ప్రభుత్వ పరం చేసుకునే విధంగా కొత్త జీవోలు వస్తున్నందున అందరూ దృష్టిలో పెట్టుకోవాలని వారు తెలిపారు.మత్తు పదార్థాల రవాణా కి సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523కు సమాచారం అందించగలరని, మీ వివరాలు గోప్యం గా ఉంచబడతాయి అని ఎస్సై తెలిపారు.ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ సుధీర్,వెంకట్, ఉపేందర్ లు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేనకు కొత్త నిర్వాహకులు

- జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధరావత్ దినేష్, మహిళా ప్రధాన కార్యదర్శిగా భట్టు మంజుల



**కొత్తగూడెం, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం నవభారత్‌లో జరిగిన సేవాలాల్ సేన కార్యవర్గ సమావేశంలో కొత్త నియామకాలు చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్ చేతుల మీదుగా జిల్లాకు కొత్త నిర్వాహకులను ప్రకటించారు. ఇందులో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధరావత్ దినేష్, కార్యదర్శిగా కళ్యాణ్, మహిళా ప్రధాన కార్యదర్శిగా భట్టు మంజులను నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడిన హుస్సేన్ నాయక్, "ఇటీవలి కాలంలో లంబాడి సామాజిక వర్గంపై అవమానకర వ్యాఖ్యలు వెలువడుతున్నాయి. కొంతమంది గిరిజన ప్రజా ప్రతినిధులు అసత్య ప్రచారం చేస్తూ సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు. అలాంటి ప్రకటనలను ఇప్పటికైనా ఆపకపోతే మేము గట్టి సమాధానం ఇస్తాం" అని హెచ్చరించారు. అలాగే ఈ నెల 28న మానుకోటలో జరగబోయే లంబాడి ఆత్మగౌరవ సభకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్, సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా బాబూలాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ నాయక్, జిల్లా యువ సేన అధ్యక్షుడు బానోత్ భరత్ నాయక్, విద్యార్థి సేన రాష్ట్ర కార్యదర్శి బానోత్ సైదులు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి దినేష్‌నాయక్, లావుడ్య సత్యనారాయణ, వీరు నాయక్, శ్రీకాంత్ నాయక్, ధర్మజాగరణ శంకర్ మహారాజ్, సురేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ ఎస్సై రంజిత్

(మొదటి పేజీ తరువాయి...)

మేరకు ఏసీబీ రంగంలో దిగి మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై రంజిత్ ని అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ ఖమ్మం ఇన్చార్జి డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కార్లను లీజుకు తీసుకున్న విషయంలో 292/25 సెక్షన్ కింద ఇద్దరి వ్యక్తులపై ఎఫ్ఐఆర్ అయిందన్నారు ఈ కేస్ పై స్టేషను బెయిల్ ఇచ్చేందుకు 40,000 లంచం డిమాండ్ చేశారని ఈనెల 19 న నగదును పట్టుకొని స్టేషన్ కి వెళ్ళగా అనుమానం వచ్చి నగదు తీసుకో లేదన్నారు. ఎస్సై రంజిత్ నగదును డిమాండ్ చేసిన రెండు ఆడియోలు, ఒక వీడియో మా దగ్గర ఉన్నదని దాని ఆధారంగానే 7బి కింద అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారని తెలియజేశారు. ఈ దాడులలో ఖమ్మం ఏసీబీ సీఐ శేఖర్ కృష్ణ కుమారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు 34శాతం బోనస్



**కొత్తగూడెం సింగరేణి, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 26:** సింగరేణి ఉద్యోగులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 29న లాభాల బోనస్ చెల్లించనున్నట్టు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర సీ ఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్న నిర్ణయం వల్ల ఒక్కో ఉద్యోగికి సుమారు రూ.1.96లక్షల బోనస్ లబ్ధి చేసుకుందని వారు తెలిపారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5,500చొప్పున బోనస్ చెల్లించనుంది. ఈ మేరకు అన్ని ఏరియాల నుండి ఉద్యోగుల వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులకు యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది.

# కెఓసిలో ఐఎన్టియుసి కాంట్రాక్ట్ కార్మికుల మీటింగ్

- **కార్మికులకు అన్ని వేళలా అండగా ఐఎన్టియుసి - జనరల్ ఆల్బర్ట్**



**టేకులపల్లి, సెప్టెంబర్26,ప్రజాజ్యోతి:** కోయగూడెం ఓపెన్ కాస్ట్,ఎల్ఎస్ఎన్ క్యాంపులో ఐఎన్టియుసి ఓబీ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు ముచ్చ సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశానికి ఐఎన్టియుసి గౌరవ అధ్యక్ష సలహాదారులు కోరం సురేందర్, యూనియన్ జనరల్ ఆల్బర్ట్, జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు,కేఓసి ఫిట్ సెక్రెటరీ కోసూరి సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సెంట్రల్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ 135 సంవత్సరాలుగా నడుస్తున్నప్పటికీ ప్రైవేటీకరణ స్టార్ట్ అయినప్పుడు నుండి ఇప్పటివరకు ఎన్ని యూనియన్లు ఉన్నా ఏ గవర్నమెంట్ వచ్చిన కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించలేదని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఇల్లందుఎమ్మెల్యే కోరం కనకయ్య ,ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్, మినిమం వేజ్ బోర్డు కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు 5500 రూపాయలను బోనస్ ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీది,ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారానే సాధ్యపడిందని కార్మికులకు వారు తెలియజేశారు.సింగరేణి వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ ద్వారా మెడికల్ సౌకర్యాలను అందించడానికి సింగరేణి యాజమాన్యంతో ఐఎన్టియుసి యూనియన్ నాయకులు మాట్లాడినట్లు వారు తెలియజేశారు.కాంట్రాక్ట్ కార్మికులు డ్యూటీలో ఉన్న, లేకున్నా, ఎలాంటి ఆక్సిడెంట్ ద్వారా చనిపోయిన 40 లక్షల రూపాయలను అందించేటట్టు అగ్రిమెంటు చేసుకోవడం జరిగిందని వారు తెలియజేశారు.ఇదే కాకుండా కార్మికుల జీతాల గురించి మినిమం వేజ్ కోసం ఎస్ బోర్డు కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రయత్నాలు చేస్తున్నారని తెలియజేశారు.అలాగే రాబోయే రోజుల్లో కార్మికుల సమస్యల కోసం నిరంతరం ఐఎన్టియుసి యూనియన్ పని చేస్తుందని సభాముఖంగా వారికి హామీ ఇచ్చారు. కార్మికులకు ఏ సమస్య ఉన్న ముచ్చ సుధాకర్ కితెలియజేస్తే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా వారి సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు క్యాంప్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో 300 ప్రైవేట్ కార్మికులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ లో కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుండే తీరుతో ప్రేరణ పొందిన కార్మికులు స్వచ్ఛందంగా ఐఎన్టియుసి యూనియన్ లో చేరారని వారు తెలిపారు. అలాగే ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కార్మికులందరికీ రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ,ఐఎన్టీయూసీ యూనియన్ కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా ప్రకటించినందుకు కేక్ కట్ చేసి స్వీట్ పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి యూనియన్ సభ్యులు నల్లమోతు వెంకటేశ్వరరావు,అంబాల చంద్రమౌళి, తాటి శ్రీధర్ పొదెం సతీష్,అజీజ్ పాషా, మహమ్మద్ జావేద్ ,గుగులోత్ శ్రీను,నంగయ్య, కటారి బాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

- **చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన:ఎస్పీ**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి ):** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు శుక్రవారం చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా నివాళులు అర్పించారు.ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని,భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ గారు ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు.ఇలాంటి పోరాట యోధుల ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,రవి,లాల్ బాబు,కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**ఇల్లందు, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరోచితంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తితో ప్రజా కంటకంగా మారి ప్రజలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి చావునోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మళ్ళీ మూడవ సారి ముఖ్యమంత్రిగా చూడటమే లక్ష్యంగా మనమంతా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రంగనాథ్, నాయకులు అబ్దుల్ నబీ, భావ్ సింగ్, జబ్బర్, మహేందర్,ఎర్రబెల్లి కృష్ణయ్య, వసంతరావు, లలిత్ కుమార్ పాసి,డేరంగుల పోషం, రామ్ లాల్ పాసి, రమేష్, కడకంచి వీరస్వామి, రవి, ఇమ్రాన్, సర్దార్, బజారు సత్యనారాయణ, నిఖిల్, బీబీ, నూర్జహాన్, భాగ్య, మౌనిక, మాదర్బీ, ఉమ, వెంకటనారాయణ, ఖాజా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డా. వెంకటేశ్వరరావుకి పితృవియోగం

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:** భద్రాచలం పట్టణం వైయస్సార్ నగర్‌కు చెందిన ప్రముఖ హోమియోపతి వైద్యులు డా. వెంకటేశ్వరరావు తండ్రి బద్దెపూడి దేవానందం ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. వారి పార్థివదేహాన్ని రాత్రి 7 గంటలకు వైయస్సార్ నగర్ 1/A కు తీసుకురానున్నారు.దేవానందం మృతి పట్ల వైయస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

## నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు:సీఐ



**ఇల్లందు, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:** ఇల్లందు పట్టణ, పరిసర ప్రాంతాల్లో గల బెల్టు షాపులు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ హెచ్చరించారు. శుక్రవారం ఇల్లందు పోలీస్ స్టేషన్ లో బెల్టు షాప్ నిర్వాహకులకు జరిగిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాత్రి పది గంటల తరువాత బెల్టు షాపులను మూసివేయాలని సూచించారు. ముఖ్యంగా బెల్టు షాపులలో సిట్టింగ్ ఏర్పాటు చేయవద్దన్నారు. అదేవిదంగా బెల్టు షాపుల వద్ద ఘర్షణలు జరగవద్దని, అలా ఘర్షణలు జరిగితే బెల్ట్ షాప్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. బెల్ట్ షాపు నిర్వాహకులు మద్యం కోసం వచ్చే నిరుద్యోగులు, యువకుల వద్దనుండి వస్తువులను తనఖా పెట్టుకుని మద్యం ఇవ్వడం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని, అలాంటివి మరలా పునరావృతమై, వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బెల్ట్ షాపుల వద్దకు అనుమానిత వ్యక్తులుగా కనిపిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, ముఖ్యంగా గంజాయి సేవించి వచ్చే వారి వివరాలు సైతం పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు సూర్య, హసీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత ఐలమ్మ ధైర్య సాహసాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**చంద్రుగొండ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పెద్దిని వేణు మాట్లాడుతూ... దొరలు, దేశముకులు, పటేల్ పట్వారిలు, ఐలమ్మ సాగు చేసుకుంటున్న భూమి పంటను కొల్లగొడుతున్న సందర్భంలో వారిపై పోరాడి పంటలను దక్కించుకున్న వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. అలాంటి తెగింపును నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని. తమ హక్కుల కోసం ప్రజాక్షేత్రంలో కొచ్చి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, పి వీరభద్రం, రాయి రాజా, రామడుగు వెంకటాచారి, దాసరి సీతారాములు, వీరభద్రం, వనమా వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల్లో భాగంగా సామూహిక కుంకుమ పూజలు



**చంద్రుగొండ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రగొండ మండల కేంద్రంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు: సీఐ



**ఇల్లందు, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ హెచ్చరించారు. శుక్రవారం పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించిన అనంతరం సిఐ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వాహనాలు నడుపున వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇల్లందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన సదస్సులు నిర్వహించడంతోపాటు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మద్యం ప్రియులు బహిరంగ ప్రదేశాల్లో మద్యాన్ని సేవించవద్దని కోరారు.

## వైభవంగా పెద్దమ్మగుడిలో అష్టోత్తర కలశాభిషేకం



**పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 26,ప్రజా జ్యోతి:** శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మ గుడి)లో శరన్నవరాత్రి ఉత్సవాల ఐదవ రోజు వైభవంగా అష్టోత్తర కలశాభిషేకం నిర్వహించారు.శుక్రవారం సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ,ప్రాతఃకాలార్చన,శ్రీ లక్ష్మీ గణపతి అనుష్ఠానములు,వేదపారాయణం,నవగ్రహ జపములు,సప్తశతి పారాయణము, శ్రీచక్రార్చన,రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు.శుక్రవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.రాత్రి 8 గంటలకు తెలంగాణ పాల్వంచ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాల్లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి,పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అలంకారంలో శ్రీ లక్ష్మీతా యారు అమ్మవారి దర్శనం

- శ్రీరామాయణ మహాపారాయణంలో పాల్గొన్న దేవస్థానం ఈవో




**భద్రాచలం, సెప్టెంబరు 28,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్ననవరాత్రోత్స వప్రయుక్త విజయదశమి వేడుకల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు ధనలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్ర త్యేక పూజలు నిర్వహించారు. అలాగే సామూహిక కుంకుమార్చన, విష్ణు సహ స్రనామ పారాయణం వైదిక సిబ్బంది పఠించారు. చిత్రకూట మండపంలో శ్రీరామాయణ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్రావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి




**ఇల్లందు, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా జెకె 5 ఓసి విస్తరణలో భూములు కోల్పోతున్న విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ గ్రామ పంచాయితీల వ్యవసాయ రైతులకు న్యాయం చేయాలని నేషనల్ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ను మహాశక్తి ఆర్గనైజేషన్ మాలోత్ దిలీప్ కుమార్ ద్వారా శుక్రవారం హైదరాబాద్ లో 21 పిట్ ఏరియా అఖిల పక్షం కమిటీ నాయకులు కలిశారు. ఎస్సీ, ఎస్టి కమిషన్ 2025 సెప్టెంబర్ 26న సింగరేణి యాజమాన్యానికి విచారణకు హాజరు కావాలని నోటీస్ ఇచ్చారన్నారు. సింగ రేణి యాజమాన్యం విచారణకు హాజరు కాలేదని, త్వరలోనే రెవిన్యూ, సింగ రేణి అధికారులను పిలిపించి సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తామని హుస్సేన్ నాయక్ రైతులకు అఖిల పక్షం కమిటీ నాయకులు హామీ ఇచిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో విజయలక్ష్మి నగర్ మాజీ యంపిటిసి పూనెం సురేందర్, అఖిలపక్ష నాయకులు ఎట్టి హరికృష్ణ, వడ్ల శ్రీను, తేజవత్ లాలు, బానోత్ నరేష్, రాములు, శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్




**చర్ల, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం సత్యనారా యణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ శిబిరంలో డాక్టర్ కైలాస మోహన్ చిన్న పిల్లల వైద్య నిపుణులుచే వైద్య సేవలు అందించారు . ఈ వైద్య శిబిరంలో 38 మంది చిన్నపిల్లలకు చికిత్స చేసి వివిధ రకాల వ్యాధులకు మందులు ఇచ్చారు . అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ వైద్య శిబిరంపై ప్రజలు సంతోషంగా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ దివ్య నయన మెడికల్ ఆఫీసర్, డాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల, లెక్చరర్ల ఆత్మీయ సమావేశం




**టేకులపల్లి,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:** టేకులపల్లిలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ బి.సులోచన రాణి ఆధ్వర్యంలో శుక్ర వారం మెగా పేరెంట్స్,లెక్చరర్ల ఆత్మీ య సమ్మేళనం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ జూనియర్ కళా శాలలను ఎటువంటి లోటు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించుటకు సిద్ధంగా ఉందని ఇందులో భాగంగానే ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ శ్రీ కృష్ణ ఆదిత్య డిజిటల్ బోర్డ్స్ సౌక ర్యాన్ని, సైన్స్ విద్యార్థుల కొరకు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వారిచే ఈఏపీసి ఈటి,ఎన్ఈఈటి క్లాసులను ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా, టెలి మానస్ ద్వారా విద్యా ర్థుల సమస్యలకు పరిష్కారం, మాన సిక ప్రశాంత కొరకు యోగ అదే విధంగా స్టూడెంట్స్ కౌన్సిలర్లకు శిక్షణ ఇప్పించి విద్యార్థులకు ప్రతి కళాశా లలో అందుబాటులో ఉంచడంతో పాటు మానసిక ఉల్లాసం కొరకు వారంలో ఒకసారి క్రీడలు కూడా నిర్వ హించడం జరుగుతుందని అని వారు తెలిపారు.విద్యార్థులు కళాశాలలోని అన్ని సదుపాయాలను సద్వినియోగప ర్చుకోవాలని కోరారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి పిల్లలను ప్రతిరోజు కూడా కళాశా లకు హాజరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కళాశాలలో సైన్స్ ల్యాబ్స్ గ్రంథాలయం లోని విలు వైన పుస్తకాలను ఉపయోగించుకోవా లని విద్యార్థులకు కోరారు.ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు బసవమ్మ, సత్య వతి,బాబురావు, వేణుగోపాల్,శంక ర్రావు, శ్రీనివాసరావు,యాకూబ్, వర లక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వర రావు,సాంబయ్య, విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ



**చర్ల, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** చర్ల మం డలంలో శుక్రవారం చర్ల టౌన్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ సాయుధ రై తాంగ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి చర్ల మండల బడుగు బలహీన వర్గాలు అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సంద ర్భగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ రైతాంగ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి నీ స్మరిస్తూ ఆమె ఆశయాలను కొనసాగిస్తా మని అన్నారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి చర్ల మండల రజక సంఘం నాయకులు రేఖల సుధాకర్, సొంతపురి సురేష్, ఆర్ వి రమణ ,మహిళా నాయకులు గుడి కందుల ఝాన్సీ, సొంత పూరి భాగ్యవతి, ఉమా, నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు తోటపల్లి మాధవరావు , జిల్లా నాయ కులు గోరింట్ల వెంకటేశ్వరరావు ,గంగ్రెడ్డి సూర్యనారాయణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మచ్చ రాజా, రామ్మూర్తి, సీనియర్ పాత్రికేయులు కొంగురు రమణారావు , తెలంగాణ ఉద్యమకారులు కొట్టే నాగేశ్వరరావు, పద్మశాలి సం ఘం నాయకులు బొజ్జ నాగేశ్వరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏరుకొండ సందీప్, ధర్మరాజుల సాంబ అన్ని కుల సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధం సభ పోస్టర్ విడుదల



**చర్ల, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో శుక్ర వారం ఆదివాసీ ప్రజా ప్రతినిధులు ,ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ధర్మ యుద్ధం పోస్టర్ ను మండల సాలి బజార్ లో అంగన్వాడి కేంద్రంలో చేయడం జరిగింది.అనం తరం విజయ కాలనీ అంగన్వాడి కేంద్రంలో ధర్మ యుద్ధం పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో ప్రతి గ్రామము నుండి ఇంటికి ఇద్దరు చొప్పున ధర్మ యుద్ధానికి భద్రాచలంలో జరుగు సభకు తీసుకురావాలని టీచర్లకు తెలియజేయడం జరిగింది . మన ఆదివాసి ప్రాంతాలు జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో బ్రిటిష్ వారితో సమర శంఖం మోగించిన మన కొమరం భీమ్ ఆశయ సాధనలో మన అస్తిత్వాన్ని మన హక్కులు ఉద్యోగా లని కాపాడుకోవాలని మన ఉద్యోగాలని లంబాడి సుగాలి,బంజారా వాళ్లు లబ్ధి పొందుతున్నారు అని అన్నారు .వివిధ రాష్ట్రాల్లో వివిధ కులాల్లో ఉన్నారు అని మన తెలంగాణలో ఆదివాసి ఉద్యోగాలు గుమస్తా నుండి ఎమ్మార్వో ఆఫీస్, పిఓ నుండి కలెక్టర్ స్థాయి వరకు, తెలంగాణ సెక్రటేరియన్ లో మంత్రి పదవులు కేంద్ర స్థాయిలో ఉద్యోగాలలో వారే లబ్ది పొందుతున్నారు అని కావున మూల ఆదివాసి నష్టపోతున్నారు అని అన్నారు .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి అసలైన ఆది వాసులకు న్యాయం జరగాలని భద్రాచలంలో జరిగే ధర్మ యుద్ధం సభను విజయ వంతం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సోయం రాజారావు, సీనియర్ నాయకులుఐ గొంది ముయ్యన్న, పొన్నం రామ కృష్ణ నాయకపోడు సంఘ, కారం కన్నా రావు మాజీ సర్పంచ్, బెండబోయిన మురళీ మోహన్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు, శ్యామల రామారావు మండల అధ్యక్షులు అట, తోకల లక్ష్మీపతి అట , ప్రధాన కార్యదర్శి, తుర్రం వీరభద్రం , పీ ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి, కోరం సూర్యనారాయణ వనవాసి సంఘం, బంధం స్వరూప రాణి , ఇరప అంజి బాబు ,కారం సురేష్ , సోడి ప్రదీప్ , కనితి శ్రీను , మడకం రాజశేఖర్ , పూణెం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధం సభను జయప్రదం చేయండి

- చర్ల జేఏసీ చైర్మన్. తాటి. రామకృష్ణ



**చర్ల, సెప్టెంబర్ 26: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని శుక్రవారం ఆదివాసీ బహిరంగ సభను జయప్రదం చేయవలసిందిగా ఆదివాసీ నాయకులు అన్నారు .ఈ సందర్భగా చర్ల మండలంలోని 26 పంచాయితీలలోని గ్రామా లను పర్యటించిన చర్ల జేఏసీ నాయకులు లంబాడిల వల్ల ఆదివాసులకు జరిగే ప్రతి అన్యాయాన్ని ప్రతి పంచాయతీకి ప్రతి గ్రామానికి వెళ్లి జేఏసీ నాయకులు తెలియచేసారు. చర్ల జేఏసీ చైర్మన్ తాటి రామకృష్ణ మాట్లాడుతూ 1950 సంవ త్సరంలో లేని లంబాడీలు చట్టబద్ధత లేకుండా ఎస్టీ రిజర్వేషన్ ఫలితాలు పొందుతూ అసలైన ఆదివాసుల్ని మోసం చేస్తున్నారని ఏజెన్సీ ఫలాలు పొందు తున్నారని 1976 దొడ్డి దారిన వచ్చిన లంబాడీల తరిమికొట్టే బాధ్యత తీసుకో వాలని ప్రతి ఒక్క ఆదివాసి ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపుని చ్చారు. ఈరోజు లంబాడీలు మేము 50 లక్షలు ఉన్నాం అన్న జనాభా 1976 సంవత్సరం ముందు ఎంతమంది ఉన్నారనేది యావత్ తెలంగాణ తెలుసుకో వాల్సి ఉంది అని ఆదివాసి రిజర్వేషన్లు ఉద్యోగాలు ఏజెన్సీ ఫలాలు పొందుతూ మా ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు . అలా చేసే లంబాడిలను తరమి కొట్టాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప. శ్రీనివాస్, చర్ల జేఏసీ వైస్ చైర్మన్ వాసం. ముస లయ్య, ఆదివాసీ విద్యార్థి సంఘం జేఏసీ కో కన్వీనర్ ఇర్ప. ప్రకాష్ దొర ,చర్ల జేఏసీ కోశాధికారి పూనెం. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి

**చర్ల, సెప్టెంబర్ 26: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం చర్ల మండల బిఆర్ యస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి సంద ర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్లు విముక్తి కోసం తెలంగాణ రైతుల విముక్తి కోసం పోరాడిన వీర నారిమణి అని ఐలమ్మ బడుగు బలహీన వర్గాలో పుట్టి ధైర్య సహసాలతో పోరాటం చేసిన మహిళ అని మనం ఏప్పుడు కూడా త్యాగ మూర్తులను మర్చిపోకుండా స్మరించుకొంటు ఉండాలని అన్నారు .ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ డి అజీజ్ ,గొర్ల రాజబాబు ,ఎడ్ల రామదాసు ,కాకి అనిల్, పంజా రాజు, తడికల బుల్లబ్బాయి, కట్టం కన్నా రావు ,బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు, యూత్ వైస్ ప్రెసిడెంట్ యన్న మూరి సృజన, టౌన్ కార్యదర్శి కుక్కడపు సాయి, అంకాల శ్రీనివాసరావు ,మైప వెంకటేశ్వర్లు, రజక సంఘ నాయకులు రేగల సుధాకర్ ,సంతపూరి సతీష్, ఆర్ వి రమణ పాల్గొన్ని నివాళులు అర్పించారు.



# అశ్వాపురం రహదారి సరాసరి యమపురికి

- నరకాన్ని తలపిస్తున్న రహదారి
- ప్రాణాలను గుప్పెట్లో పట్టుకొని ప్రయాణం
- ప్రయాణికుల అవస్థలు, పట్టించుకోని అధికారులు



**అశ్వాపురం, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:** అశ్వాపురం మండలంలో ఏ రోడ్డు చూసిన ఏమున్నది గర్వకారణం.. సమస్తం గుంతలమయం.. గతుకుల రోడ్లతో..ప్రయాణికుల అయోమయం.... అన్న చందంగా మారాయి. ఈ గుంతలరోడ్లపైన ఎన్నో సార్లు ఎమ్మెల్యేలు, అధికారులు వెళ్లినా ఇంత వరకు రోడ్ల మరమ్మతులకు హామీలు తప్ప ఆచరణలో ఆమడదూరంగా ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అశ్వాపురం మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్లు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో రోడ్ల రూపు రేఖలే మారిపోయాయి. ఫలితంగా ఈ రోడ్లపై కనీసం పాదచారులు కూడా నడవలేని పరిస్థితి నెలకొంది. అడుగ దుగునా గుంతలతో అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. మరికొన్ని రోడ్లు వర్షం పడిన పుడు కుంటలను తలపిస్తున్నా యి. మండలం లోని ప్రధాన రహదారులు పలుచోట్ల గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఆ గుంతల్లో నీరు చేరి మరింత అధ్వానంగా తయారవుతున్నాయి. రాకపోకలు సాగించే దుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల కంకర రాళ్లు తేలి, గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు అంతా గుంతలు గుంతలు పడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు గుంతల మయంగా ఉండటంతో ద్విచక్ర వాహనదారులు, ఫోర్ వీలర్ వాహనాలు రోడ్డుపై ప్రయాణం చేసినప్పుడు గుంతలు కనిపించకపోవడంతో వాహనాలు గుంతల పడి అదుపు తప్పి కింద పడి వాహనదారులు ప్రమాదాలకు గురి అయి హాస్పిటల్ పాలు అవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యమే కారణమని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఈ రోడ్డు అస్తవ్యస్తంగా తయారై రాకపోకలకు అంతరాయం కలుగుతున్నా పట్టించుకోనేనే నాథుడే లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు బాగా లేనందున ప్రమాదాలు కూడా నిత్యం జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇక్కడి రోడ్ల అస్తవ్యస్తం మారదంతో ఆర్టీసీ బస్సులు కూడా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించి రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఏఐటీయూసీ కృషి ఫలితమే బోనస్



**ఇల్లందు, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:** ఏఐటీయూసీ కృషి ఫలితమే బోనస్ అని ఆ సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఈసారి కార్మికులకు లభించిన పిఎల్ఆర్ బోనస్ ఏఐటీయూసీ కృషి ఫలితమని తెలిపారు. బోనస్ సాధనలో ఏఐటీయూసీ పోరాట చరిత్ర ఎంతో ఉందని, 1962లో కార్మిక రాజ్యం రష్యాకు వెళ్లిన కామ్రేడ్ టిబి విఠల్ రావు అక్కడి విధానాలను అధ్యయనం చేసి, 1965లో పార్లమెంట్‌లో బోనస్ చట్టాన్ని అమలు చేయించారని పేర్కొన్నారు. 1962 నుండి 64 వరకు సింగరేణిలో జరిగిన సమ్మెల ద్వారా లాభాల బోనస్ సాధన జరగగా, దాని ఎరియర్స్ కూడా అప్పట్లో కార్మికులకు అందించబడిన ఘనత విఠల్ రావుదేనని తెలిపారు. విఠల్ రావు ఆదేశంతో కార్మిక ఉద్యమాన్ని రగలించి దీపావళి బోనస్ సాధించడంలో కామ్రేడ్ కొమురయ్య కీలక పాత్ర పోషించారని, అందుకే దీపావళి బోనస్‌ను కామ్రేడ్ టిబి విఠల్ రావు అవార్డుగా ముద్దుగా పిలుస్తారని పేర్కొన్నారు. సింగరేణిలో గత ఏడాది రూ.93,750గా ఉన్న దీపావళి బోనస్, ఈసారి భారీ పెరుగుదలతో రూ.1,03,000గా ఖరారైందని తెలిపారు. ఇది 63 ఏళ్లుగా కార్మిక వర్గానికి ఏఐటీయూసీ నాయకత్వం అందిస్తున్న బహుమానమన్నారు. అదే విధంగా 1974 డిసెంబర్ 11న మొదటి వేజ్ బోర్డు నుంచి ఇప్పటి 11వ వేజ్ బోర్డు వరకూ, ఐదు జాతీయ సంఘాలు ఉన్నప్పటికీ ఏఐటీయూసీ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలిచి కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ వస్తుందని గుర్తుచేశారు. కార్మికులు అందుకుంటున్న కేఎల్ మహేంద్ర అవార్డు (లాభాల్లో వాటా), కామ్రేడ్ టిబి విఠల్ రావు అవార్డు (దీపావళి బోనస్)లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# మన గృహాలలో గృహలక్ష్మిగా ఉండే తల్లి

- 5వ రోజు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:** దేవీ శరన్నవరాత్రులలో భాగంగా... శుక్రవారం మహాలక్ష్మి అవతారంలో కనకదుర్గమ్మ భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మ మహాలక్ష్మిదేవి అవతారంలో భౌతికంగా, మానసికంగా ఎప్పుడూ శుభంగా ఉండడం అనేది అమ్మ నుంచే మనం నేర్చుకోవాలి, శుద్ధలక్ష్మి, మోక్షలక్ష్మి, జయలక్ష్మి, శ్రీ లక్ష్మి, వరలక్ష్మి, అమ్మ దర్శనం ఇస్తారని అర్చకులు కె.పుండరీకాక్ష అన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లోని శ్రీ షిరిడిసాయి బాబా ఆలయం శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయం, శ్రీ కోదండరామాలయం గుర్రాలచెరువు గ్రామశివారులో స్వయంభుగా వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయం, డ్రైవర్స్ కాలనీ శ్రీ కనకదుర్గమ్మ ఆలయాలతో సహా పలు ఆలయాలలో భక్తులు అమ్మవారికి ఘనంగా పూజ నిర్వహించారు.

> అమ్మను మహాలక్ష్మి అవతారంలో కొలిస్తే సకల శుభాలు చేకూరుతాయి... అర్చకులు కె. పుండరీకాక్ష

ఈరోజు అమ్మను ఈ రూపంలో కొలవడం వల్ల అన్ని రకాల సంపదలు లభిస్తాయని .ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి, విద్యాలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్మి, గజలక్ష్మి.... వంటి ఎనిమిది రూపాల్లో ఉన్న అష్టలక్ష్ములను కొలిచిన ఫలితం లభిస్తుందని సాయిబాబా



ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అమ్మవారి ఉత్సవమూర్తి వద్ద పూజలు నిర్వహిస్తున్న అర్చకులు కే పుండరీకాక్ష అన్నారు. శుద్ధ సత్వ స్వరూపిణి, సర్వ సంపదల రూపిణి, సంపదలకు అధిష్ఠాత్రి, సుశీల, లోభ, మోహ, కామ, రోష, మద అహంకారాదులు లేని నిర్మలమైన క్షమాస్వరూపిణి, సర్వ సస్యాత్మిక, భూతకోటి జీవనోపాయ. రూపిణి, వైకుంఠ వాసియైన నారాయణుని భార్య స్వర్గంలో స్వర్గలక్ష్మిగా, రాజ్యంలో రాజ్యలక్ష్మిగా, భూలోకంలో భూలక్ష్మిగా, మన గృహాలలో గృహలక్ష్మిగా ఉండే తల్లి. ఈ అమ్మ దయ వల్లనే సంపదలు లభిస్తాయన్నారు. ఈ సంపదలను పొందటమే సంపాదన అవుతుంది. కనిపించేదానికన్నా కనిపించనిది శక్తివంతమైనది, మనస్సులో శుభలక్షణాలు ఉన్నవానికి లక్ష్మీదేవి ఉంటుంది. దేహానికి శుభ్రత, మనస్సుకు శుద్ధమైన ఆలోచనలు ఇవే లక్ష్మీ స్వరూపాలౌతాయి. దాని ద్వారా వ్యక్తి శాశ్వతత్వాన్ని పొందుతాడు. కేవలం ధనము అనేటువం రూపసంపదకు సంకేతంగా ఉంటుంది. రూప సంపదకన్నా గుణ సంపద విశిష్టమైనది. రూప సంపద తాత్కాలిక అవసరాలను తీరిస్తే, గుణ సంపద వ్యక్తిని ఆనందమయుణ్ణి చేసి శాశ్వతత్వాన్ని చేకూరుస్తుంది. సూర్యుడు ఉదయించినపుడు పద్మం వికసిస్తుంది. భగవంతుని అనుగ్రహం వల్ల కలిగిలే వ్యక్తి వికాసం కూడా ఈ పద్మం లాటిదే. అందుకే అమ్మవారిని పద్మ స్వరూపగా, పద్మాక్షిగ, పద్మస్థితగా, పద్మహస్తగా, పద్మప్రియగా, పద్మినిగా, పద్మాలయగా భావించి కొలిచే సంప్రదాయం ఏర్పడిందన్నారు. ఈ నవరాత్రుల సందర్భంలో ఆ శక్తులకు ప్రతీకయైన మహాలక్ష్మిని సేవించి అందరం సర్వసంపదలను పొందుదాం, ఆనందిద్దాం. అనంతరం ముళ్ళపూడి సూరిబాబు విమల శ్రీదేవి దంపతుల సహకారంతో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా సమితి అధ్యక్షులు పంబి హరిబాబు, మంగదొడ్డి మురళీకృష్ణ, కేత ధనరాజు, లక్కీరెడ్డి కృష్ణారెడ్డి, కృష్ణ, ముళ్లపూడి సూరిబాబు, విమలశ్రీదేవి, వృధ్వీ, రమాదేవి, స్వప్న, గౌరీ, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మకు కుంకుమ పూజలు



**టేకులపల్లి, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:** మండలంలోని పలు గ్రామాలలో కనకదుర్గమ్మ అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవ మండపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బస్టాండ్ సెంటర్, బ్రహ్మంగారి వీధి ల మహిళలు సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# కోయగూడెం ఓ.సిలలో పర్యటించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్



**టేకులపల్లి, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న శుక్రవారం ఇల్లందు ఏరియాను సందర్శించారు. కెఒసిలో పని స్థలాలను పరిశీలించారు. అనంతరం అక్కడ జరుగుతున్న పనులను ఏరియా యస్.ఓ.టూ జి.యం రామస్వామిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని ఆయన తెలిపారు. బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని కెఒసి అధికారులకు ఆయన సూచించారు. అలాగే బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచి బొగ్గు ఉత్పత్తి అయ్యే లాగా చూడాలని తెలిపారు. మైన్లోని ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు రక్షణతో కూడిన ఉత్పత్తి, రవాణా చేయాలని వారు సూచించారు. వర్షాకాలంలో ఏదురయ్యే సమస్యల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కోయగూడెం మేనేజర్ శ్రీనివాస్, అడిషనల్ మేనేజర్ వి.బ్రహ్మం తదితరుల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ జన్మదిన వేడుక



**కొత్తగూడెం,సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి ):** రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీకటి కార్తీక్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్తీక్ ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాసరెడ్డి ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం తదితరులు మాట్లాడుతు తెలంగాణ ఉద్యమ నేపథ్యంతో అంచలంచెలుగా ఎరిగి ఉమ్మడి జిల్లా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, పోస్ట్ ఆఫీస్ వాసు, తలుగు అనిల్, కున్సోత్ కిషన్, పూనెం శ్రీను, కసనబోయిన లక్ష్మణ్, జానీ భాయ్, మహిళా నాయకులు వాణి రెడ్డి, హైమవతి, జోగు రమాదేవి, సంధ్య ఐవైసి నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి గులాం మతిన్, పవన్, రామ్మూర్తి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేసిన - ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,సెప్టెంబర్26, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం దాసుతండా పంచాయతీలోని బంగారు మైసమ్మ తల్లి ఆలయం వేళే సీసీ రోడ్డు,పెట్రాం చెలక గ్రామం నందు సీసీ రోడ్డులకు శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్,మండల అధ్యక్షులు దేవా నాయక్,సీఐ బత్తుల సత్యనారాయణ,బోడు ఎస్సై పి.శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ , ఎస్సై ఆలకుంటరాజేందర్ , ఎంపీ ఓ గణేష్గాంధీ , ఏఈ నవీన్,మండల నాయకులు ఈది గణేష్, మాజీసర్పంచ్ రెడ్యానాయక్, పోశాలు, భద్రు నాయక్, శివ, సంజయ్, మధురెడ్డి, లక్ష్మయ్య, పూల్సింగ్, తులసిరాం,రామకృష్ణ, నవీన్, గుగులోత్ రాములు,శ్రీను, నర్సింహారావు,పన్నాలాల్ రాందాస్, బానోత్ రవి, హనుమంతు,సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి లక్షయాభై ఐదు వేల ఐదు వందల రూపాయలతో అలంకరణ



**టేకులపల్లి,సెప్టెంబర్26, ప్రజాజ్యోతి:** దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 5వరోజున అమ్మవారు శ్రీ.మహాలక్ష్మి అవతారం సందర్భంగా టేకులపల్లి బ్రహ్మం గారి వీధిలో బీ ఆర్ ఎం జీవి యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లక్షా యాభై ఐదువేల ఐదు వందల రూపాయలతో అమ్మవారికి అలంకరణ చేసి అమ్మవారి కృపాకటాక్షములు భక్తులు పొందారు.

## మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు

- లక్ష రూపాయల అలంకరణ
- మహిళా భక్తులు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు



**అన్నపురెడ్డిపల్లి,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి, పెద్దమ్మతల్లి గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ విగ్రహం వద్ద శుక్రవారం మహాలక్ష్మి అవతారంలో అద్భుత అలంకరణ నిర్వహించబడింది. సుమారు లక్ష రూపాయల ఖర్చుతో అలంకరించిన ఈ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున మహిళా భక్తులు తరలి వచ్చి కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక హారతులు సమర్పించి అమ్మవారికి నివాళులు అర్పించారు. గుడి ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు కూడా ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరిగాయి. గ్రామంలోని మహిళలు బతుకమ్మకు ప్రత్యేకమైన అలంకరణలతో పాల్గొని ఉత్సవ శోభను మరింత పెంచారు. ప్రాంతంలోని భక్తులు, గ్రామస్థులు అందరూ భక్తి వాతావరణంలో అమ్మవారిని దర్శించి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమం ద్వారా ఆలయ ప్రాంగణం అంతా ఆనంద, భక్తి పరంపరలతో నిండిపోయింది



## జూనియర్ కళాశాల భవనాల మరమ్మతులు పనులకు శంకుస్థాపన చేసిన - ఎమ్మెల్యే కోరం

- ఘనంగా ఎమ్మెల్యే కోరం కనకయ్యకు స్వాగతం పలికిన విద్యార్థులు





**టేకులపల్లి,సెప్టెంబర్26,ప్రజాజ్యోతి:** టేకులపల్లిలోని జూనియర్ కాలేజీ భవనమునకు (స్పెషల్ రిపేర్స్ )ప్రత్యేక మరమ్మతుల పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగాఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి,పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కోటి రూపాయల వ్యయంతో కాలేజీ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కళాశాల యాజమాన్యం వారు శాలువాతో సన్మానించారు. అనంతరం కళాశాల ప్రాంగనాన్ని సందర్శించి విద్యార్థులను కలిసి ఉపాధ్యాయుల బోధన గురించి అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులకు ఏమైన సమస్యలు ఉంటె తమ దృష్టికి తీసుకోనివచ్చి వాటిని పరిష్కరించుకోవాలని వారికీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , మండల అధ్యక్షులు దేవా నాయక్,పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్,ఎస్సై ఆలకుంట రాజేందర్, ఎంపీఓ గణేష్ గాంధీ, ఏఈ నవీన్ , మండల నాయకులు ఈది గణేష్,రెడ్యానాయక్, పోశాలు, భద్రు నాయక్,శివ,సంజయ్, మధురెడ్డి, లక్ష్మయ్య, పూల్సింగ్, రాందాస్, బానోత్ రవి, హనుమంతు,సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి అభియాన్ తో తొట్టిపంపు గ్రామంలో కొత్త ఆరంభం

- 2030 నాటికి మౌలిక వసతులతో పూర్తిగా అభివృద్ధి లక్ష్యం



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని తొట్టిపంపు గ్రామంలో ఆది సేవ కేంద్రాన్ని శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహాలక్ష్మి ప్రారంభించారు. ఆదివాసి గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారం కోసం ఆది కర్మయోగి అభియాన్ ప్రధాన ఉద్దేశ్యంగా ప్రారంభమైంది. 2030 నాటికి ఈ పథకం ద్వారా గ్రామస్తులను భాగస్వాములుగా చేసుకుని చర్చించి మౌలిక వసతులు కల్పించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దే లక్ష్యం ఉంది. గ్రామ పరిధిలో పనిచేసే ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాలు, యువతను "ఆది సాథీలు"గా ఎంపిక చేసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. తొట్టిపంపు గ్రామంలో ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే బతుకమ్మ వేడుకలను గ్రామ ప్రజలతో కలిసి జరిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహాలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకుడు ప్రకాశరావు, అంగన్వాడీ పర్యవేక్షకురాలు అరుణ, వార్డెన్ వీరన్న, సీసీ చింతయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, ఆశా కార్యకర్త రాములమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు భారతి, కుమారి, పంట పొలాల సహాయకుడు యాకూబ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దసరాకు ప్రత్యేక బస్సు సర్వీసులు

- పదిరోజులు లక్కీ డ్రా పథకం
- కొత్తగూడెం డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి



**కొత్తగూడెం, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి ):** దసరా పండగ సందర్భంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసే ప్రయాణికులకు ప్రత్యేక నగదు బహుమతులు ఏర్పాటు చేశామని కొత్తగూడెం డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 06 వరకు,10 రోజులు ప్రత్యేక సర్వీసులు నడపడంతోపాటు, ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసే ప్రయాణికులకు నగదు బహుమతిని అందించే ప్రత్యేకమైన లక్కీ డ్రా పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ స్కీం ప్రకారం డిలక్స్,సూపర్ లగ్జరీ, రాజధాని ఏసీ, నాన్ ఎసి, లహరి ఏసీ, నాన్ ఎసి, బస్సులలో ప్రయాణం చేసే ప్రయాణికులు అర్హులు. ఈ బస్సులలో ప్రయాణం చేసే ప్రయాణికులు, తమ ప్రయాణ అనంతరం టిక్కెట్ వెనుక భాగంలో ప్రయాణికుడి పేరు,ఫోన్ నెంబరు, అడ్రస్ నమోదు చేసి టికెట్టును కొత్తగూడెం డిపో పరిధిలో కొత్తగూడెం,పాల్వంచ, ఇల్లందు బస్టాండ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ప్రత్యేక లక్కీ డ్రా బాక్సులలో వేయవలసి ఉంటుంది. లక్కీ డ్రా కార్యక్రమం అక్టోబర్ 8వ తేదీన రీజినల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించబడుతుంది. ముగ్గురు అదృష్టవంతులైన ప్రయాణ విజేతలకు మొదట బహుమతిగా రూ..25,000,రెండవ బహుమతి రూ..15,000, మూడవ బహుమతి రూ..10,000/ – నగదును అందించబడుతుంది. దసరా పండుగ ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులలో వారి ప్రయాణాన్ని ఎంచుకొని, సురక్షితమైన మరియు సుఖవంతమైన ప్రయాణ అనుభవంతో పాటు నగదు బహుమతులు కూడా పొందే ఆకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని డిఎం తెలిపారు.

# వర్షాలు పుష్కలం ... ఎరువు అందక నిష్ఫలం

- ప్రకృతి సహకరించిన అధికారులనిర్లక్ష్యం
- సమయానికి ఎరువులు అందక అన్నదాత అరిగోస
- దిగుబడి పై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన





కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి) : దేవుడు కరుణించిన పూజారి వరం ఇవ్వని చందంగా మారింది భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా రైతుల పరిస్థితి, పరిస్థితులు ఏవైనా అంతిమ నష్టం మాత్రం అన్నదాతలే చవి చూడాల్సిన పరిస్థితి నెలకొంది, పంట కాలం ప్రారంభోత్సవంలో వరుణుడు కరుణించకపోయిన పంట చేతి కొచ్చే సమయంలో వరుణుడు ఆగ్రహించిన రైతులే నష్టపోవాల్సి వస్తుంది, ప్రతి సంవత్సరం వాతావరణ పరిస్థితులు అనుకూలించక నష్టపోతున్న రైతులు ఈ ఏడాది మాత్రం అధికారుల తీరుతో రైతులు ఆవేదన చెందుతున్నారు, ఏడాది వర్షాలు పుష్కలంగా కురుస్తుండటంతో రైతులు సాగుబడి పనులకు ఆనందంగా ఉపక్రమించారు,జిల్లాలో సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో జల వనరులు అన్ని నిండుకుండలా తలపిస్తున్నాయి, జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టులైన కిన్నెరసాని, తాళి పేరు, మూక మామిడి ఎప్పుడో గరిష్ట స్థాయికి చేరుకున్నాయి, జిల్లాలో అన్ని మండలాలలో చెరువులు, కుంటలు జలకలతో కలకలలాడుతున్నాయి, ప్రకృతి సహకరించడంతో రైతులు సమయానికి వివిధ పంటలు సాగు చేశారు, జిల్లాలో అత్యధికంగా వరి ,పత్తి ,మొక్కజొన్న ,మిర్చి ,ఆయిల్ ఫామ్ పంటలు వేశారు, వరుణుడు కరుణించిన జిల్లా యంత్రాంగం ఎరువుల సరఫరా పంపిణీలో విఫలమవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, సహకార సంఘాల ముందు,ఎరువుల దుకాణాల ముందు గంటల తరబడి నిలబడ్డ ఎరువులు మాత్రం సమయానికి దొరకడం లేదని రైతులు వాపోతున్నారు, పంటలకు సమయానికి ఎరువులు వేయకపోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు, ఈ సంవత్సరం కాలం కలిసి వచ్చిన అధికారులు సమయానికి ఎరువులు అందించకపోవడం వల్ల నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదనకు గురవుతున్నారు, ఇప్పటికే గడువు దాటి పోతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడా ఎరువులు అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు,

## ప్రకృతిని కాపాడుకుందాం... సాంప్రదాయ బతుకమ్మ నడుపుదాం... విమలక్క.



గుండాల. ప్రజా జ్యోతి 26. ప్రకృతి ని కాపాడుకోవడం కోసమే బహుజన బతుకమ్మ పేరు సాంప్రదాయ బతుకమ్మ ను నడుపుతున్నట్లు అరుణోదయ సాహితీ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క అన్నారు బతుకమ్మ సంబరాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని పగిడిద్దరాజు సమీప డబల్ బెడ్ రూమ్ కాలనీలో జరిగిన భోజన బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు ఆ గ్రామ మహిళలతో కలిసి నడిచారు ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ ప్రకృతి రక్షనే ప్రజారక్షణ గా భోజన బతుకమ్మ నడుస్తుందని ఆమె అన్నారు ప్రకృతిని ప్రభుత్వాలే వివిధ కంపెనీల పేరట విధ్వంసాన్ని సృష్టిస్తూ ఉందని ఆమె ఆరోపించారు ప్రజలు నాగరికతకు దూరమవుతున్నారని బతుకమ్మ లో ప్రకృతి దాగి ఉందని బతుకమ్మ వివిధ రకాల పూలతో ఉండడం కారణంగా బతుకమ్మ ఆడిన అనంతరం ఆ పూలను చెరువులో వేయడం ద్వారా నీరు శుద్ధి అవుతుందని దీన్ని ముందు తరాలకు అందించాలని ఆమె అన్నారు మహిళలు ఆటపాటలతో ఆనందంగా బతుకమ్మ సంబరాలు చేసుకోవాలని ఆమె కోరారు ప్రకృతిని కాపాడుకోవడం ద్వారా సంపదను సృష్టించుకోవడం జరుగుతుందని నాగరికత మూలాలను ప్రజలు మరిచిపోవద్దని వీటిని అన్నిటిని ప్రజలకు వివరించడం కోసమే అవగాహన కల్పించడం కోసమే బహుజన బతుకమ్మ పేర ప్రతి సంవత్సరం తొమ్మిది రోజులపాటు తిరుగుతున్నామన్నారు అందులో భాగంగానే గుండాలకు రావడం జరిగిందని ఆమె అన్నారు ప్రజలు ప్రకృతికి వ్యతిరేకంగా చైతన్యం తులై ప్రకృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సమ్మయ్య రుద్ర మన్సూర్ తదితరులు పాల్గొన్నారు

## రహదారుల దుస్థితిపై సిపిఎం మహారాస్తా రోకో




చర్ల, సెప్టెంబర్ 26:(ప్రజా జ్యోతి) చర్ల మండలంలో శుక్రవారం సిపిఎం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో మహా రాస్తారోకో నిర్వహించారు, దీంతో భారీగా వాహనాలు నిలిచి పోయాయి.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఇసుక లారీల వల్ల భద్రాచలం నుంచి చర్ల మీదుగా వెంకటాపురం వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఏం ప్రయోజనమని ప్రశ్నించారు భద్రాచలం ఎమ్మెల్యేకు నియోజక వర్గ సమస్యలు పట్టడం లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి ఇసుక లారీల వల్ల వచ్చే ఆదాయం పై ఉన్న శ్రద్ధ రోడ్ల నిర్మాణం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు .ఎస్ ఐ ఆందోళన వద్దకు వచ్చి నాయకత్వంతో చర్చలు జరిపారు ఈ చర్చల్లో నాయకులు పాడైపోయిన రోడ్లకు మరమ్మత్తులు చేయాలని ఇసుక లారీలను నియంత్రించాలని శాశ్వతంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు తహసీల్దార్,సిఐ లు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ రాస్తారోకో ఆరంభం మాత్రమేనని ప్రభుత్వం దిగి వచ్చి రోడ్ల సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 29న దుమ్ముగూడెం నుంచి భద్రాచలం వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు కారం నరేష్,బందెల చంటి, తాటి నాగమణి, శ్యామల చంద్రం,షారోని, వరలక్ష్మి , ముత్తయ్య, కాంతయ్య, సమ్మక్క, రాంబాబు,పూనెం నరసింహారావు, రమాదేవి, మల్లారపు నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని 88 మద్యం షాపుల టెండర్లకు ఆహ్వానం



కొత్తగూడెం,సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) : జిల్లా వ్యాప్తంగా ఉన్న 88 మద్యం షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్.జానయ్య తెలిపారు. శుక్రవారం కొత్తగూడెంలో గల జిల్లా ఎక్సైజ్ శాఖ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా ఉన్న 88 మద్యం షాపులకు సెప్టెంబర్ 26నుండి అక్టోబర్ 18తేదీ సాయంత్రం 5గంటల వరకు టెండర్ దరఖాస్తులు స్వీకరించినట్లుగా తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 88 మద్యం దుకాణాలలో ఎస్టీ కులాలకు 44, ఎస్సీ కులాలకు 7, గౌడ కులస్తులకు 6, ఓపెన్ క్యాటగిరిలో 31 షాపులను నిర్ణయించినట్లుగా తెలిపారు. టెండర్ ఫీజు 3 లక్షల రూపాయలు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పేరు మీద గాని తెలంగాణ ఎక్సైజ్ శాఖ కమిషనర్ పేరు మీద గాని డిడి రూపంలో సమర్పించాలని తెలిపారు.అక్టోబర్ 23 ఉదయం 11 గంటలకు కొత్తగూడెంలో గల కొత్తగూడెం క్లబ్ నందు వచ్చిన అప్లికేషన్ల నుండి డ్రా పద్ధతిలో యజమానులను ఎంపిక చేయనున్నట్లుగా తెలిపారు. గత సంవత్సరం పాల్వంచ పెద్దమ్మగుడి వైన్ షాప్ కు అత్యధికంగా 124 అప్లికేషన్లు రాగా ఎల్లందు పట్టణంలో అత్యల్పంగా 28 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మొత్తం మీద గత సంవత్సరం 5000 పైచిలుకు దరఖాస్తులు వచ్చాయని ఈ సంవత్సరం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విలేఖరికి పాకాల పరామర్శ



బూర్గంపహాడ్, సెప్టెంబరు 26 (ప్రజా జ్యోతి) నమస్తే తెలంగాణ విలేకరిగా పనిచేస్తున్న బూర్గంపహాడ్ మండలం సారపాక చెందిన మందపాటి వెంకటరెడ్డిని ఐటిసి ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ పరామర్శించారు. శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను, కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సాయం చేశారు. అలాగే నిత్యవసర సరుకులు అందజేశారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



టేకులపల్లి,సెప్టెంబర్26,(ప్రజాజ్యోతి):నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని రజక సంఘం మండల నాయకులు ఉప్పల వాసు అన్నారు. టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో రజక సంఘం మండల నాయకులు ఉప్పల వాసు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వజయంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయుధ పోరాటంతో పెత్తందారు అణచివేతను వ్యతిరేకిస్తూ సమానత్వం కోసం పోరాడిన మహా గొప్పమహనీయురాలని సమాజానికి ఆమె సేవలను గుర్తు చేశారు. నేటి తరానికి ఆమె ఒక మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలం అధ్యక్షులు బొమ్మర్ల వరప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ మండల నాయకులు బుర్ర ధర్మయ్యగౌడ్,గొల్లపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ చిట్టి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నలమాసు నరేందర్,ఉద్యమ నాయకులు బుర్రి జగదీష్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి బుర్రి వెంకటేష్,యూత్ లాకావత్, వంశీ, ఆకుల వెంకన్న,సురేష్, ప్రవీణ్,నవీన్, సందీప్, రాజేష్, పండు,పాపారావు,బండి రాకేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే తో యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది



భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి: కరాటే తో యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సినీ హీరో సుమన్ అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి గ్రామంలో గురు షోతోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23 నుంచి 25 వరకు ప్రత్యేక శిక్షణా శిబిరం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇండియా కరాటే చైర్మన్ హన్సిన్, తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, గ్రాండ్ మాస్టర్ పాయం సురేష్ తదితరులు హాజరై శిక్షణా కార్యక్రమాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన సినీ నటుడు సుమన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు బెల్టులను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కరాటే క్రమశిక్షణ, ధైర్యాన్ని పెంపొందించే యుద్ధకళ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రాజుపేట కాలనీకి చెందిన పాయం జైబాబుకు 5వ డాన్ బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్ ను హీరో సుమన్ స్వయంగా ప్రదానం చేశారు.